క్లుప్తంగా

నేడు మండల సమావేశం

జలుమూరు: జలుమూరు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వాన గోపి అధ్యక్షతన మంగళవారం ఉదయం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎల్.వి.అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ హాజరవుతారన్నారు. అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

నేడు గొట్టిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

ఎల్.ఎన్.పేట: మండలంలోని గొట్టిపల్లి గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి నిర్వహించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

కృష్ణమూర్తినాయుడు సేవలు మరువలేనివి


కృష్ణమూర్తినాయుడు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

మెళియాపుట్టి: సేవ చేయడంలో పెద్దపద్మాపురం మాజీ సర్పంచ్ కృష్ణమూర్తినాయుడును ఆదర్శంగా తీసుకోవాలని గ్రామానికి చెందిన పలువురు పెద్దలు అన్నారు. సుదీర్ఘకాలం సర్పంచ్, ఎంపీటీసీగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు. సోమవారం తృతీయ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. సర్పంచ్ జయలక్ష్మి, తూలుగు ఘనశ్యామ్, ఉర్లాన రుక్మాంగధరరావు, మాలతి శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు


చెరువు గట్టుపై ఉన్న పత్తి పంటను పరిశీలిస్తున్న తహసీల్దార్

బూర్జ: ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎస్.రమణారావు అన్నారు. మండలంలోని అన్నంపేట సచివాలయం పరిధిలో గల అడ్డూరిపేట చెరువు గట్టుపై సాగుచేస్తున్న ప్రత్తి పంటను సోమవారం పరిశీలించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పరిశీలించడం జరిగిందన్నారు. చెరువు గట్టును ఆక్రమించి పంటలు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వేయర్ రామకృష్ణ, వీఆర్వో మజ్జి భద్రయ్య పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలని వినతి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రశాంత్‌కుమార్

కొత్తూరు: మండలంలోని గూనభద్ర పంచాయతీ పరిధిలో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని శ్రీకాకుళం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందనలో కలెక్టర్‌కు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు అంపిలి ప్రశాంత్ వినతిపత్రం అందజేశారు. పేదలకు మంజూరు చేసిన ఇళ్ల పట్టాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం (కొలతలు) ఇవ్వలేదన్నారు. దీంతో హౌసింగ్ అధికారులు ఇళ్ల నిర్మాణాలకు అనుమతించడం లేదని తెలిపారు. మంజూరు చేసిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలకు అవకాశం కల్పించాలని కోరారు.

సాయిశృతి మందిరం పునర్నిర్మాణం


మందిరాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మణరావు

ఆమదాలవలస: సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో మెట్టక్కివలసలో గల సాయిశృతి మందిరాన్ని పునర్నిర్మాణం చేశారు. మందిరాన్ని సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు సోమవారం ప్రారంభించారు. మందిరంలో సమితి కన్వీనర్ కన్నేపల్లి వెంకట కామవదానులు ఆధ్వర్యంలో మహిళా విభాగం ఇన్‌చార్జి రామలక్ష్మి నేతృత్వంలో దసరా ఉత్సవాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి కుంకుమార్చనలు ప్రారంభవుతాయన్నారు.

● గ్రామాల్లోనే మెరుగైన వైద్యం

పేద, సామాన్య కుటుంబాలకు గ్రామాల్లోనే మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. సోమవారం పలు పంచాయతీల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. స్పెషలిస్టు వైద్యులు హాజరై రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


కొత్తూరు: కొత్తూరు సచివాలయం-1లో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు


నరసన్నపేట: నరసన్నపేట సచివాలయం-1కు వైద్య పరీక్షల కోసం వచ్చిన రోగులు


జలుమూరు: పాగోడులో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న గ్రామస్తులు


పోలాకి: కొత్తరేవులో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్ రాజేశ్వరరావు


బూర్జ: అన్నంపేటలో బీపీ తనిఖీ చేయించుకుంటున్న స్పీకర్ తమ్మినేని సీతారాం


సారవకోట: చిన్నగుజ్జువాడ రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


ఆమదాలవలస రూరల్: చింతలపేటలో మందులను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్


మెళియాపుట్టి: గొప్పిలిలో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన


పొందూరు: ఇల్లయ్యగారిపేటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం


జలుమూరు: శ్రీముఖలింగంలో సంక్షేమ పథకాల లబ్ధి పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పొందూరు: గ్రామాల్లో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని ఇల్లయ్యగారిపేటలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ, సమస్యలు తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. బడుగు, బలహీన వర్గాల్లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. అర్హత ఉండి ఇంకా పథకాలు అందకపోతే సంబంధిత గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి తెలియజేయాలన్నారు. పథకాలు కోసం ఎవరికి ఎటువంటి లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బండారు జైప్రతాప్, వైస్ ఎంపీపీ వండాన వెంకటరావు, కొంచాడ గిరిబాబు, వండాన సూరపునాయుడు, గాడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి.. సంక్షేమమే ధ్యేయం..

జలుమూరు: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శ్రీముఖలింగం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ఫలాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అన్ని వర్గాల ప్రజలు సీఎం జగన్‌ను దీవించాలని కోరారు. శ్రీముఖలింగంలోని పేదలకు దోమనాపల్లిలో ఇళ్ల పట్టాలు ఇచ్చారని, వారికి శ్రీముఖలింగంలోని పట్టాలు ఇవ్వాలని, రోడ్లు, డ్రైనేజీలు, ఇతర వీధుల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను సర్పంచ్ తమ్మన్నగారి సతీష్, ఎంపీటీసీ సభ్యుడు కరికోల హరిప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు బసవ వెంకట రమణ కోరారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ గడపగడపకు నిధులతో వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఇళ్ల పట్టాలకు సంబంధించి రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానన్నారు. స్థానిక నాయకులు లాడి రమేష్, తవుడు పండా, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు కనుసు సీతారాం, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షుడు పి.రాజప్పలనాయడు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మధరావు, మండల సలహాదారుడు పైడి విఠలరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీముఖలింగంలో గడపగడపకు..

శ్రీముఖలింగంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ వాన గోపి సోమవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజాసంక్షేమమే లక్ష్యం

మెళియాపుట్టి: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని గొప్పిలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలో తాగునీరు, వైద్య సదుపాయాలను గూర్చి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రూ.23 లక్షలతో తాగునీటి ట్యాంక్ మంజూరు చేసి, పనులు సైతం పూర్తిచేశామన్నారు. గ్రామానికి చెందిన కూర్మాపు రాజులమ్మ, పల్లి సరోజిని, బలగ ప్రకాశరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఒక్కొక్కరూ రూ 3.లక్షల లబ్ధి పొందామన్నారు. గొప్పిలిలో క్రీడా మైదానాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బైపోతు ఉదయ్ కుమార్, పార్టీ మండల కన్వీనర్ పల్లి యోగి, సర్పంచ్ పల్లి జయసుధ, ఎంపీటీసీ కొల్లాన ఇందిరాదేవి, ఉప కన్వీనర్ కరణం శశిభూషణ రావు, పీఏసీఎస్ అధ్యక్షుడు ఉర్లాన బాలరాజు, తహసీల్దార్ సరోజిని, ఏఓ దానకర్ణుడు, ఏఈ శ్రీనివాసరావు, ఏపీఎం లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.


మెళియాపుట్టి: గొప్పిలిలో క్రీడా మైదానాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి


సీఎం జగన్‌హన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసేందుకు సోమవారం విశాఖపట్నం వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మర్యాదపూరకంగా కలిశారు. సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ఉన్నారు.

మౌలిక వసతులకు పెద్దపీట

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్


అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: గ్రామాలతోపాటు ప్రభుత్వ కార్యాలయాలలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామ ని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నా రు. శ్రీముఖలింగంలో రూ.7.50 లక్షలతో నిర్మాణం చేసిన అంగన్‌వాడీ భవనం, రూ.21.50 లక్షలతో ఇంటింటికీ కుళాయిలను సోమవారం ప్రారంభించారు. స్త్రీ సంక్షేమ శాఖకు పెద్దఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు.

చంద్రబాబు తప్పు చేశాడు.. శిక్ష అనుభవిస్తున్నాడు..

చంద్రబాబు స్కిల్ డవలప్‌మెంట్ నిధులు కాజేయడంతోనే శిక్ష అనుభవిస్తున్నాడన్నారు. తప్పుచేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు సమానమే అన్నారు. సర్పంచ్ టి.సతీష్, ఎంపీటీసీ సభ్యుడు కె.హరిప్రసాద్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు బసవ వెంకటరమణ, లాడి రమేష్ గుప్తా, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, మండల సలహాదారు పైడి విఠలరావు, చింతాడ వెంకటరావు పాల్గొన్నారు.

చిన్నారుల సందడి

పొందూరు: స్థానిక ఒకటో నంబర్, తొమ్మిదో నంబర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో బెజ్జిపురం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం బాణాల పండుగను నిర్వహించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా చిన్నారులకు బాణాలను పంపిణీ చేశారు. సంప్రదాయ పండుగను వివరిస్తూ పాటలు పాడుతూ సందడి చేశారు. ఐసీడీఎస్ ఇన్‌చార్జి సూపర్‌వైజర్ డి.రమాదేవి, అంగన్‌వాడీ కార్యకర్త డి.లక్ష్మి పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీటి కుళాయిలు

- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం


ఆమదాలవలస రూరల్: తురకపేటలో ఇంటింటికీ తాగునీటి కుళాయిలను ప్రారంభిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో అభివృద్ధే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలో తురకపేట గ్రామంలో జల్ జీవన్ నిధులు రూ.37.30 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటింటికీ తాగునీటి కుళాయిలను సోమవారం ప్రారంభించారు. హనుమంతుపురం గ్రామంలో రూ.43.37 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఇంటింటికీ తాగునీటి కుళాయిల కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. సర్పంచ్‌లు ఎన్ని రామచంద్రరావు, మామిడి ఢిల్లేశ్వరరావు, పీఏసీఎస్ డైరెక్టర్ తిర్లంగి రామారావు, కూటికుప్పల సన్యాసిరావు, అంబటి సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పి.పి.సూర్యనారాయణ, జేఈ ఎం.చంద్రమౌళి, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

రూ. 54 లక్షల నిధులతో..

పొందూరు: నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నానని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. సోమవారం మండలంలోని రాపాక పంచాయతీలో రూ.54 లక్షల నిధులతో ఇంటింటికీ కుళాయిల నిర్మాణానికి స్పీకర్ తమ్మినేని శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలో జల్ జీవన్ మిషన్ పథకంలో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పాలపోలమ్మతల్లి ఆలయ అభివృద్ధికి కృషి

- స్పీకర్ సతీమణి తమ్మినేని వాణీసీతారాం


కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడుతున్న వాణీసీతారాం

ఆమదాలవలస: ఆమదాలవలస పట్టణ, పరిసర ప్రాంతాల ఇలవేల్పు పాలపోలమ్మతల్లి ఆలయ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కలిసి రావాలని స్పీకర్ సతీమణి వాణీసీతారాం పిలుపునిచ్చారు. ఆలయం వద్ద ఆదివారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అమ్మవారి బంగారు కిరీటం ఊరేగింపులో భాగంగా పాల్గొన్న భక్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. పాలపోలమ్మ తల్లికి తాము ఒక్కరమే పసిడి కిరీటం సమర్పించినట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదన్నారు. దాతలు, భక్తులు, గత కమిటీ సభ్యులు, నూతన కమిటీ సభ్యులు చిరు కానుకలతోపాటు మా కుటుంబం తరపున తోచిన కానుకను అమ్మవారికి సమర్పించామన్నారు. అమ్మవారికి చెవిదిద్దులు చేయించేందుకు తీర్మానం చేయడం జరిగిందన్నారు. పలువురు దాతలు అమ్మవారికి కానుకలు ప్రకటించారు. పట్టణానికి చెందిన మానేపల్లి ప్రసాద్ అమ్మవారికి పాదాలు సమర్పించారు. పొన్నాడ నాగు అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఆలయానికి ఇప్పుడున్న సీసీ కెమెరాలకు అదనంగా మరికొన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పురాతన ఆలయాల అభివృద్ధి అనంతరం నూతన పాలకవర్గం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కూన బాలకృష్ణ, కార్యదర్శి జె.కె.వెంకుబాబు, ఉపాధ్యక్షుడు దుంపల శ్యామలరావు, కోశాధికారి మల్లికార్జునరావు, గుడ్ల బాబు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లకు నియామక పత్రాల అందజేత


వలంటీర్లకు నియామకపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ

నరసన్నపేట: గ్రామ వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించాలని ఎంపీపీ ఆరంగి మురళి సూచించారు. మండలంలోని కోమర్తి, పారసెల్లి, నడగాం గ్రామాల్లో ఖాళీగా ఉన్న ఐదు గ్రామ వలంటీర్ పోస్టులను సోమవారం భర్తీ చేశారు. ఎంపిక చేసిన వలంటీర్లకు నియామక పత్రాలను ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఎంపీడీఓ మధుసూదనరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుప్త, బార్ల వేణుగోపాలరావు, బొబ్బాది ఈశ్వరరావు, సతివాడ రామినాయుడు, రువ్వ వాసు, బగ్గు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవ బాధ్యతగా గుర్తించాలి


పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న సమితి సభ్యులు

ఆమదాలవలస రూరల్: సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు బాధ్యతగా గుర్తించి చేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు అన్నారు. మండలంలో అక్కులపేట గ్రామంలో గల సత్యసాయి సేవా సమితి వార్షికోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామాల్లో చేస్తున్న సేవలను అభినందించారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు మరింతగా చేపట్టాలని సూచించారు. అక్కులపేట సేవా సమితికి రాష్ట్ర స్థాయిలోనే గుర్తింపు రావడం చాలా అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. సమితి ప్రగతి నివేదికతో సావనీర్ విడుదల చేసి, పేదలకు నిత్యావసర సరుకులు, వస్త్రాలు పంపిణీ చేశారు. సత్యసాయి సమితి జిల్లా అధ్యక్షుడు లింగరాజు, జోనల్ కన్వీనర్ ఎం.జనార్దనరావు, జిల్లా బాలవికాస్ ఇన్‌చార్జి శశికాంత్, సూర్యకళ, మెడికల్ ఇన్‌చార్జ్ తాతయ్యలు, గ్రామ సేవా ఇన్‌చార్జి ఎం.రవీంద్రబాబు, యూత్ కోఆర్డినేటర్ సాయికృష్ణ పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు


నరసన్నపేట: ర్యాలీ నిర్వహిస్తున్న స్వయంశక్తి సంఘాల మహిళలు

నరసన్నపేట: బాల్య వివాహాలు వల్ల అనేక అనర్థాలు కలిగే ప్రమాదం ఉందని ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో స్వయం శక్తి సంఘాల మహిళలు, సీఎఫ్‌లకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అనంతరం వీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఐసీడీఎస్ పీఓ నాగమణి, ఎంపీడీఓ మధుసూదనరావు, వెలుగు ఏసీ కొండలరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గుప్త, సైలజ, ఏపీఎం హేమసుందర్ తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నంలో..

మండలంలో బాల్య వివాహాల నిషేధ పర్యవేక్షణ కమిటీ చైర్మన్‌గా కొరసవాడ సర్పంచ్ జక్కర ఉమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చైల్డ్‌లైన్ ప్రతినిధి జగన్నాథం తెలిపారు. కొరసవాడ గ్రామసచివాలయంలో సోమవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సచివాలయ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మెళియాపుట్టిలో..

బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, బాలురతో పాటు సమాన హక్కులు బాలికలకు సైతం ఉన్నాయని ఎంపీడీఓ చంద్రకుమారి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం సిబ్బందితో కలిసి బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలగూర్చి తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఏపీఎం లలిత, మహిళా పోలీస్ భారతి పాల్గొన్నారు.

హిరమండలంలో..

బాల్య వివాహాలు, బాల కార్మికుల నియంత్రణ బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీఓ బొడ్డేపల్లి శైలజ, వైఎస్సార్ కాంతి పథం ఏపీఎం శ్రీరామచంద్రమూర్తి అన్నారు. స్థానిక వైకేపీ కార్యాలయంలో డ్వాక్రా సంఘ సభ్యులకు బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బ్రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో హిరమండలంలో ర్యాలీ చేపట్టారు. పీఏసీఎస్ అధ్యక్షుడు ఏవీ సురేష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మీసాల వెంకట రామకృష్ణ, మహిళా సంఘ నాయకులు, స్వయంశక్తి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.